

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ
గోదావరి జిల్లా

సోమవారం,18 ఆగస్టు 2025

8 పేజీలు


## అంగరంగ వైభవంగా
# మంత్రి 'నిమ్మల' ఇంట నిశ్చితార్థ వేడుక

- హాజరైన మంత్రి లోకేష్‌ను గజమాల వేసి స్వాగతం పలికిన మంత్రి
- పాల్గొన్న కేంద్రమంత్రి, స్పీకర్లు,పలువురు మంత్రులు, శాసనసభ్యులు





**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ఇంట నిశ్చితార్థ తాంబూలాల వేడుక ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది.ఆదివారం ఉదయం 7 గంటల 16 నిమిషాలకు శుభముహూర్తంలో పాలకొల్లులోని ఎస్ కన్వెన్షన్‌లో మంత్రి రామానాయుడు కుమార్తె శ్రీజ,పవన్‌ల నిశ్చయతాంబూలాల కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా మంత్రి రామానాయుడు, సూర్యకుమారి దంపతులు, యిర్రింకి వెంకట సూర్యనారాయణ,కరుణ మణి దంపతులు తాంబూలాలను కుటుంబ సభ్యులు, బంధువుల మధ్య స్వీకరించారు. కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను గజమాలతో మంత్రి రామానాయుడు సత్కరించి స్వాగతం పలికారు. పవన్,శ్రీజలను లోకేష్ అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ,శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుమంత్రి నిమ్మలఇంటనిశ్చితార్థ వేడుకకు హాజరయ్యారు, డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామకృష్ణంరాజు,శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు, రాష్ట్ర మంత్రులు అచ్చెం నాయుడు,అనగాని సత్యప్రసాద్, కొలుసు పార్థసారథి, కందుల దుర్గేష్,బీసీ జనార్దన్ రెడ్డి, కొండపల్లి శ్రీనివాసరావు, వాసంశెట్టి జనార్ధన్, సంధ్యారాణి, రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ, ఎంపీ బీద మస్తాన్‌రావు, మాజీ ఎంపీలు కనుమూరి బాపిరాజు, చేగొండి వెంకట హరి రామ జోగయ్య, గోకరాజు గంగరాజు,తోట సీతారామలక్ష్మి,

- తరువాయి 2లో..


## పెరుగుతున్న
# గోదావరి నీటిమట్టం



**పోలవరం,మేజర్‌న్యూస్:** గోదావరి నీటిమట్టం క్రమేణా పెరుగుతోంది. భద్రాచలం వద్ద33.60 అడుగులు పోలవరం నుండి 5,14,353 క్యూసెక్కుల మీరు విడుదల. అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరిలోకి ఎగువ రాష్ట్రాల

- తరువాయి 2లో..

# నేడు వర్షాల కారణంగా పీజీఆర్‌ఎస్ రద్దు



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఏలూరు జిల్లాలో ఈనెల 18వ తేదీ సోమవారం ప్రజా ఫిర్యాదు పరిష్కార వ్యవస్థ కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## వర్షాలు,గోదావరి వరద ఉధృతితో
# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- పరివాహక ప్రాంతాల ప్రజలకు ఎంపీ పుట్టా మహేష్ సూచన

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** అల్పపీడనం - వాయుగుండం ప్రభావంతో వచ్చే మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందనే వాతావరణ శాఖ హెచ్చరికలు, మరోవైపు గోదావరి వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల ప్రాణాలు,ఆస్తులను రక్షించేందుకు సంబంధిత అధికార యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా పునరావాసం, రక్షణ చర్యలు చేపట్టాలని ఎంపీ పుట్టా మహేష్ అధికారులను ఆదేశించారు. గోదావరి పరివాహక మండలాల్లో ని గ్రామాలలో నది నీటి మట్టం పెరుగుతున్న దృష్ట్యా, ప్రజలు నది తీరాలకు



- తరువాయి 2లో..

## ఒకే రోజు 135 మందికి
# రూ.83.25 లక్షలు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు

- మంచి చేసే కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి
- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి





**ముసునూరు,మేజర్‌న్యూస్:** ముసునూరు మండలం ముసునూరు యంపిడివో కార్యాలయ ఆవరణలో ఆదివారం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధిద్వారా రూ.83.25లక్షలు 135మంది నిరుపేద ,మధ్య తరగతి నిరుపేద కుటుంబ లబ్ధిదారులకు రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెక్కులను అందజేసి, ప్రస్తుత వారి ఆరోగ్య పరిస్థితులు కుటుంబ యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో మంచిచేసే కూటమి ప్రభుత్వాన్ని అన్ని వర్గాలు ప్రజలు ఆశీర్వదిం చాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మానవత్వంతో పేదవర్గాలకు వైద్య ఖర్చులు అందించాలనే ఉద్దేశంతోనే ముఖ్య మంత్రి సహాయనిధిని పునరుద్ధరించి ఎక్కువమందికి సాయాన్ని నిరుపేదలకు అందించుటవారికి నిరు పేదలు అంటే ఎంత

- తరువాయి 2లో..

# తమాషా చేస్తున్నావా? ఏం చేస్తున్నావ్ ఇక్కడ?

- గోపవరం పంచాయతీ కార్యదర్శిపై మంత్రి పార్థసారథి ఆగ్రహం



**ముసునూరు,మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యలు పట్టించుకోని ఒక పంచాయితీ సెక్రటరీ పైన మంత్రి కొలుసు పార్థసారథి ఫైర్ అయ్యారు. ఆదివారం ముసునూరు మండలం గోపవరంలో జరిగిన సంఘటనతో,మంత్రిలో కనిపించిన ఆగ్రహంతో అటు నాయకులు,ఇటు ప్రజలు ఆశ్చర్య పోయారు. నీళ్లు రావడం లేదు,బ్లీచింగ్ జల్లడం లేదు,పది

- తరువాయి 2లో..

# ట్రంప్ సుంకాలు తగ్గించుకోవాలి - ఆక్వా రంగాన్ని కాపాడాలి

**- రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష నేతల డిమాండ్**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ట్రంప్ సుంకాలు తగ్గించుకోవాలి, ఆక్వా రంగాన్ని కాపాడాలి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మౌనం వీడాలని ట్రంప్ సుంకాలు ఆక్వా కుదేలు అనే అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న వక్తలు డిమాండ్ చేశారు. స్థానిక పవరుపేటలో గల సిపిఎం జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు రాజనాల రామ్మోహన రావు మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భారతదేశం నుండి అమెరికాకు ఎగుమతి అవుతున్న వ్యవసాయ, ఆక్వా తదితర ఉత్పత్తులపై పన్నులు 50 శాతం పైగా వేయటంతో ఆక్వా పరిశ్రమ ఒక్కసారిగా కుదేలైయ్యిందని ఆందోళన వ్యక్తం చేశారు.ఆక్వా పరిశ్రమ సంక్షోభంలో పడి రైతులు దివాలాతీసే ప్రమాదం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీని వలన మన దేశ ఆర్ధిక వ్యవస్థ కూడా దిగజారిపోతుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దేశంలో 10 లక్షల మంది ఆక్వా రైతులుంటే ఆంధ్రలోనే 6 లక్షలకు పైగా ఎకరాల్లో చేపలు,రొయ్యలు సాగు చేస్తున్న రైతులు 3.5 లక్షలుపైగా ఉన్నారని, రాష్ట్రం నుండి వేలకోట్లు విలువైన రొయ్యలు ఎగుమతులు జరుగుతున్నాయన్నా తెలిపారు. వేల కోట్లు విదేశీ మారకద్రవ్యం రూపంలో దేశానికి,వందల కోట్లు పన్నులు, మార్కెట్ సెస్ల రూపంలో రాష్ట్రానికి ఆదాయం వస్తోందని వివరించారు. ఇంతటి ముఖ్య రంగంపై అమెరికా అధ్యక్షుడు విధించిన 50శాతం పన్ను (ఆచరణలో 59.65శాతం) వలన మన ఆక్వా రంగాన్ని, రైతుల్ని కుదేలు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.శ్రీనివాస్ తీర్మానాన్ని ప్రవేశపెట్టగా సభ్యులు ఆమోదం తెలిపారు. బికెఎంయు జిల్లా అధ్యక్షులు నాయకులు బండి వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.ఎన్.వి.డి.ప్రసాద్ తదితరులు మాట్లాడారు.సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పి.రామకృష్ణ, జిల్లా నాయకులు గుడిపాటి నరసింహారావు, ఎం.ఇస్సాక్, కాంగ్రెస్ నాయకులు డి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరుకు ఆరంజ్,ప.గో.జిల్లాకు రెడ్ అలర్ట్ హెచ్చరికలు

**- ఏపీలో 5 జిల్లాలపై అల్పపీడన ప్రభావం**

**అమరావతి/ ఏలూరు, మేజర్ న్యూస్ :** దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర తీర ప్రాంతంలో అల్పపీడనం కొనసాగుతోందని విశాఖ వాతావరణ కేంద్రం వెల్లడించింది. మరో 24 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశముందని,ఈ నెల 19న దక్షిణ ఒడిశా,ఉత్తరాంధ్ర తీర ప్రాంతం మధ్య తీరం దాటవచ్చుని వాతావరణ కేంద్రం డైరెక్టర్ భారతి తెలిపారు. దీని ప్రభావంతో ఏపీలో భారీ వర్షాలు కురుస్తాయని చెప్పారు. విశాఖ, అనకాపల్లి,బీఆర్ అంబేద్కర్ కోనసీమ,కాకినాడ, పశ్చిమ గోదావరి జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించారు.

శ్రీకాకుళం,పార్వతీపురం మన్యం, తూర్పు గోదావరి, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, కృష్ణ, బాపట్ల, పల్నాడు, ప్రకాశం,నంద్యాల జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. కర్నూలు,అనంతపురం, వైఎస్సార్ కడప,నెల్లూరు, తిరుపతి,చిత్తూరు జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించారు.

# పోలవరం నిర్వాసితులకు వెంటనే పరిహారం అందించాలి




**- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవిఎస్**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** పోలవరం నిర్వాసితులకు వెంటనే పరిహారం ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె వి ఎస్ డిమాండ్ చేసారు. సిపిఐ అల్లూరి జిల్లా మహా సభ రెండో రోజు ఆదివారం స్థానిక ఆర్ పి ఫంక్షన్ హల్‌లో జరిగింది. సిపిఐ ముఖ్య నాయకులు, కార్యకర్తలు సిపిఐ అనుబంధ సంఘాల నాయకులు పలు సమస్యలపై తీర్మానాలు మహాసభలో ప్రవేశ పెట్టారు. ముందుగా పార్టీ జెండా ను రాష్ట్ర సహాయ కార్యదర్శి జె వి ఎస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహాసభ ను ఉద్దేశించి రాష్ట్ర సహాయ కార్యదర్శి జె వి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరంతరం పాటు పడాలని సూచించారు. ప్రజా ప్రయోజనాల కోసం మాత్రమే సిపిఐ పార్టీ పని చేస్తుందని, పోలవరం నిర్వసితులకు న్యాయం జరిగే వరకు ప్రభుత్వంతో నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. జిల్లా కార్యదర్శి పొట్టిక సత్య నారాయణ మాట్లాడుతూ సభ్యులు ప్రవేశ పెట్టిన తీర్మానాలపై చర్చించి నిర్ణయాలు తీసుకొంటామన్నారు. గత రెండు రోజులుగా సుదూర ప్రాంతాల నుండి వచ్చిన పార్టీ కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ప్రసాద్, రంపచోడవరం డివిజన్ కార్యదర్శి జుత్తుక కుమార్, మహిళా నాయకురాలు దుర్గ, మండల కార్యదర్శులు, పార్టీ నాయకులు ఇరవాడ దేవుడు, కందుకూరు స్వర్ణ, ఉల్లి సత్యనారాయణ, పోతురాజు, సింహాచలం, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ఒకే రోజు 135 మందికి రూ.83.25 లక్షలు సీఎంఆర్ఎఫ్ చెక్కులు

మొదటిపేజి తరువాయి

ప్రేమ, అభిమానమో అర్ధం అవుతుందని అన్నారు.ప్రతిసారి నూజివీడు నియోజక వర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చెక్కులను అందజేస్తున్నామని,ఈసారి ముసునూరు మండలంలో పెట్టామని మంచి పథకంఅందరికీ తెలియాలి ప్రజల్లోకి వెళ్లాలని ఉద్దేశంతో ఈకార్యక్రమం పెట్టామన్నారు. గత ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి సహాయ నిధులను సైతం పక్కదోవ పట్టించి నిరుపేదలకు వైద్యాన్నిపూర్తిగాదూరం చేశారని,వైద్యం సాయం అందించలేక మానవత్వాన్ని మరచిపోయా రని మంత్రి పేర్కొన్నారు.గతం ప్రభుత్వం ఆరోగ్య ఆరోగ్యశ్రీ ద్వారా అన్నిరకాలు వైద్య సేవలు అందిస్తుమని ముఖ్యమంత్రి సహాయ నిధి లేకుండా చేశారని అన్నారు.వివిధ హాస్పటల్‌లో అప్పటి ప్రభుత్వం నుండి డబ్బులు జమ అవ్వక నిరుపేదలకు వైద్యం నిలుపుదల చేశారని, నిరుపేదలు రోడ్డున పడ్డారని అన్నారు.స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కొరకు రూ.2 వేలు కోట్లు కేటాయించి 1కోటి 40మంది మహిళలకు విద్య, ఉపాధి,బంధువులను కలుసుకునే అవకాశం కల్పించామన్నారు.ఆగస్టు 15వ తేదీన ఈ పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు,డిప్యూటీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారధ్యంలో లాంఛనంగా ప్రారంభించారని అన్నారు. తొలిరోజున రాష్ట్రంలో 8.50 లక్షలు మంది మహిళలు ప్రయాణాలు చేసి, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారని అన్నారు.మంచి కార్యక్రమాలు చేస్తున్న కూటమి ప్రభుత్వానికి గత ప్రభుత్వనేతలు బురద జల్లుతున్నారని చాలా బాధాకరం అన్నారు.నియోజక వర్గంలో మిగిలి ఉన్న పనులు ప్రజలు మనోభావాలు అనుగుణంగా దశలు వారీగా పూర్తి చేస్తామన్నారు. నియోజవర్గంలో ఇప్పటివరకు 400 నుండి 500 మంది వరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ 5 నుండి 6 కోట్లు వరకు సాయం అందించామని అన్నారు.ఒకే రోజు 135 మందికి రూ 83.25 లక్షలు వైద్యసాయం కింద చెక్కులను అందించడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు,మంత్రి కొలుసు పార్థసారథికి జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న,తహశీల్దారు దాసరి ప్రశాంతి,యంపిడివో బి.ఏ. సత్యనారాయణ,మండల విద్యాశాఖ అధికారి బి.వి.యస్.సుబ్బారావు,నియోజక వర్గ ప్రజాప్రతి నిధులు,కూటమి నాయకులు,లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు,స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా

# మంత్రి 'నిమ్మల' ఇంట నిశ్చితార్థ వేడుక

మొదటిపేజి తరువాయి

ఎమ్మెల్యేలు పీతాని సత్య నారాయణ,పులపర్తిరామాంజనేయులు, ఆరిమిల్లి రాధాకృష్ణ, చింతమనేని ప్రభాకర్, బడేటి చంటి,ఎం రామరాజు,పి.ధర్మరాజు, బొమ్మిడి నాయకర్, ముప్పిడి వెంకటేశ్వర రావు, బొలిశెట్టి శ్రీనివాస్, బర్రి బాలరాజు, ఉమ్మడి పశ్చిమగో దావరి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గంటా పద్మశ్రీ ప్రసాద్, డిసిసిబి చైర్మన్ గన్ని వీరాంజనేయులు, మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ సిహెచ్ సత్యనారాయణ మూర్తి, అల్లు వెంకట సత్యనారాయణ, శివరామ రాజు, బూరుగు పల్లి శేషారావు, కొత్తపల్లి జానకిరామ్, ఎమ్మెల్సీ రాజశేఖర్, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్,జనసేన జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు,పలు కార్పొరేషన్ చైర్మన్‌లు ఎంఏ షరీఫ్, కొత్తపల్లి సుబ్బారాయుడు, ఆర్టీసీ విజయవాడజోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, పీతల సుజాత, మునిరత్నం, రాజశేఖర్, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్. అస్మి, నర్సాపురం ఆర్డీవో దాసిరాజు, టిడిపి, జనసేన, బిజెపి లకు చెందిన ముఖ్య నాయకులు, ప్రముఖులు, అధికారులు ఉద్యోగులు, బంధు మిత్రులు హాజరై అక్షింతలు వేసి ఆశీర్వది ంచారు. మంత్రులను, ప్రముఖులను మంత్రి రామానా యుడు సత్కరించారు.

# పెరుగుతున్న గోదావరి నీటిమట్టం

మొదటిపేజి తరువాయి

నుండి వస్తున్న ఉపనదుల వరద జలాలు, కొండవాగుల జలాలు చేరుతుండడంతో నీటిమట్టం భారీగా పెరుగుతూ వస్తుంది. ఆదివారం భద్రాచలం వద్ద 33.60 అడుగులకు చేరుకుంది.

ప్రాజెక్టు స్పిల్వేలోకి అదనంగా వస్తున్న 5,14,353 క్యూసెక్కుల జలాలను జలవనరులశాఖ అధికారులు దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్టు స్పిల్వే ఎగువన 30.180 మీటర్లు స్పిల్వే దిగువన 20.800 మీటర్లు నమోదయినట్లు జలవనరులశాఖ అధికారులు తెలిపారు.

# వర్షాలు,గోదావరి వరద ఉధృతితో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మొదటిపేజి తరువాయి

దగ్గరగా వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాలలో అగ్నిమాపక, రెవెన్యూ, పోలీస్, వైద్యశాఖ, విద్యుత్ శాఖలతో సమన్వయం చేస్తూ అత్యవసర సహాయక చర్యలు వేగవంతం చేయాలని ఎంపీ అధికారులను ఆదేశించారు.శుద్ధి చేసిన తాగునీరు,పాలు,పాలు పొడి,వైద్య సహాయం,ఆహారసరఫరా తక్షణమే అందించేందుకు ఏర్పాట్లు చేయాలని ఎంపీ సూచించారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో స్థానిక అధికారులను సంప్రది ంచాలని, తమ సమస్యలను వెంటనే తెలియజేయాలని, వరద ఉధృ తి పూర్తిగా తగ్గేవరకు అప్రమత్తంగా ఉండాలని ఎంపీ పుట్టా మహే ష్ కుమార్ ప్రజలకు సూచించారు.

అత్యవసరం అయితే ఏలూరు కలెక్టరేట్ వద్ద కంట్రోల్ రూమ్ నెంబర్ 1800-233-1077, 94910 41419 ఫోన్ నెంబర్ల లేదా ఏలూరు ఎంపీ క్యాంపు కార్యాలయ నంబర్స్ 96181 94377,98855 19299 కు ఎవరైనాకాల్ చేయవచ్చని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు.

# తమాషా చేస్తున్నావా? ఏం చేస్తున్నావ్ ఇక్కడ?

మొదటిపేజి తరువాయి

సార్లు తిరిగినా పంచాయతీ కార్యదర్శి పట్టించుకోలేదు అని తనగోడు మంత్రికి వినిపించిన ఒక మహిళ. దీనికి మంత్రి తమాషా చేస్తున్నావా? ఏం చేస్తున్నావ్ ఇక్కడ? రావడం, పోవడమేనా ? నీ సంగతి చూస్తా!అని సెక్రటరీని మంత్రి కొలుసు పార్థసారధి హెచ్చరించారు.

# నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే, అధికారులు



**పెంటపాడు, మేజర్‌న్యూస్:** పెంటపాడు మండలం వల్లూరుపల్లి దర్శపర్రు బోడపాడు కే పెంటపాడు మాంజిపాడు యానాలపల్లి పడమర విప్పరు, పరిమళ ప్రాంతాలలో కొద్ది రోజుల క్రితం విస్తారంగా కురిసిన వర్షాల వల్ల పంట పొలాలు నీటి మునిగాయి. వీటిని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాసు అధికార యంత్రాంగంతో వెళ్లి రైతులను పరామర్శించారు. గడిచిన నాలుగు రోజులుగా నీట మునిగిన పంట కుళ్ళిపోయిందని ఇప్పుడు మరో పంట వేసే అవకాశం లేకపోయిందని రైతులు వాపోయారు. ఈ క్రమంలో మరో నాలుగు రోజులు పాటు వర్షాలు ఉన్న కారణంగా మరో పంట వేసేందుకు అవకాశం లేని కారణంగా పెంటపాడు మండలానికి చెంది సుమారు 7300 ఎకరాల పంట నష్టాన్ని ఉన్నతాధికారులకు రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు తెలియజేస్తానని బొలిశెట్టి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. ఎకరానికి 210 రూపాయలు భీమా చేసుకుంటే ధైర్యంగా ఇంట్లో పడుకునే పరిస్థితి, కష్టం వచ్చినప్పుడు బాధపడే కంటే భీమాచేసుకుని ఉండాలి అని సూచించారు. మన ప్రాంత అభివృద్ధి కోసం అవసరమైతే చందాలు వేసుకొని అయినా సరే అభివృద్ధి చేద్దామని సూచించారు. మున్సిపాలిటీలో నిధులు లేవు, పంచాయతీలో నిధులు లేవు, మార్కెట్ యార్డులో నిధులు లేవు చంద్రబాబు నాయుడు చాకచక్యంగా పరిపాలన చేస్తున్నారు. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షం వల్ల పంటలు నీట ములుగుతున్నాయని మొరుగుబోతులను పరిశుభ్రం చేసుకోవాల్సిన అవసరం ఆవశ్యకత మనకుందాన్ని సూచించారు. వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ 13వ తేదీ స్వల్ప సమయంలో 13 సెంటీమీటర్ల వర్షం కురవడం 7,300 ఎకరాల పంట నీట మునిగిందని, అది నేటికీ మనకు లోనే ఉండడంతో పంట మొత్తం దెబ్బతిన్నదని తెలియజేశారు. మార్టేరు వ్యవసాయ క్షేత్రం నుండి సైంటిస్టులను పిలిపించి వారి సూచన మేరకు తదుపరి చర్యలు తీసుకుందామని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కిలపర్తి వెంకటరావు, పసల కొండ, పుల్లా బాబి, వ్యవసాయ అధికారులు, ఎమ్మార్వో ఎండిఓ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రతిభ కలిగిన పేద విద్యార్థికి రూ.10 వేలు ఆర్థిక సహకారం



**భీమవరం, మేజర్ న్యూస్:** ప్రతిభ కలిగిన పేద విద్యార్థికి శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఆర్థిక సహకారం అందించే కార్యక్రమాన్ని ఆదివారం భీమవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించారు. సిఐ నాగరాజు మాట్లాడుతూ ప్రతిభ కలిగిన పేదరికం వల్ల అనేక మంది విద్యార్థులు విద్యకు దూరంగా ఉంటున్నారని, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఎంతో చేయూతను అందిస్తున్నారని అన్నారు. ప్రభుత్వంతోపాటు దాతలు విద్యాభివృద్ధికి ముందుకు రావాలన్నారు. కార్యక్రమ నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ పట్టణానికి చెందిన కారుమూరి సాయి హరిణి ఏఆర్ కేఆర్ మున్సిపల్ హైస్కూల్లో పదోతరగతిలో అత్యధిక మార్కులతోపాటు కడప ఇడుపులపాయలోని ప్రభుత్వ ఐటీ కళాశాలలో సీటు సాధించారని, మెరిట్ కలిగిన ఆ విద్యార్థి పేదరికంతో ఉండటంతో సిఐ నాగరాజు రూ 10 వేలు సహకారం అందించారని తెలిపారు. కారుమూరి కృష్ణ పాల్గొన్నారు.

# నేడు నర్సాపురంలో డీసీఎంఎస్ బ్రాంచ్ ప్రారంభం

**చైర్మన్ చాగంటి మురళి కృష్ణ**



**నరసాపురం,మేజర్‌న్యూస్:** నర్సాపురంలో సోమవారం సాయంత్రం రైతుల కోసం డీసీఎంఎస్ బ్రాంచ్ ప్రారంభిస్తున్నట్లు ఉమ్మడి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ తెలిపారు. ఆదివారం కొప్పర్రు లోని అందే ఉదయ భాస్కర్ నివాసంలో ఆయన సూర్య ప్రతినిధితో మాట్లాడారు. ఇప్పటివరకు జిల్లాలో 22 బ్రాంచ్ లు ఉన్నట్లు తెలిపారు. రైతులకు అవసరమైన ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు, తదితర వాటిని ఈ బ్రాంచ్ ద్వారా సరఫరా చేస్తామన్నారు. పట్టణంలోనిపీచు పాలెంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ జనసేన, తెలుగుదేశం, బిజెపి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. త్వరలో నరసాపురంలో మాల్ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని ఆయన తెలిపారు. అన్ని వస్తువులు ఉండేలాగా, ప్రైవేటుకు దీటుగా ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు మురళీకృష్ణ తెలిపారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

**కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి**



**నరసాపురం, మేజర్‌న్యూస్ :**రక్తదానం ప్రాణదానంతో సమానమని మాజీ మంత్రి, రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు అన్నారు.మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఆదివారం మూడవరోజు నరసాపురం నియోజకవర్గం చిరంజీవి యువత ఆధ్వర్యంలో గవర్నమెంట్ హాస్పిటల్‌లో జరిగిన రక్తదానం శిబిరం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు.రక్తం దొరకక ఏ ఒక్కరు చనిపోకూడదు అనే చిరంజీవి ఆశయాన్ని అభిమానులు అన్ని ప్రాంతాల్లో నిరంతరం కొనసాగించడం అభినందనీయమన్నారు. కరోనా సమయంలో చిరంజీవి రాష్ట్రవ్యాప్తంగా ఆక్సిజన్ బ్యాంక్స్ ఏర్పాటు చేసి ఎందరో ప్రాణాలను కాపాడారన్నారు. చిరంజీవి పుట్టినరోజుని పురస్కరించుకుని అభిమానులు వారం రోజులు పాటు ప్రపంచవ్యాప్తంగా ఎన్నో ప్రజా ఉపయోగ సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమని ప్రశంసించారు.ఈ శిబిరంలో 22 మంది అభిమానులు రక్తదానం చేయగా ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది రక్తాన్ని సేకరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ మాధం శెట్టి కోటేశ్వరరావు, ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ ఆర్ సంతోష్ కుమార్,అభిమానులు కోపల్లి శ్రీనివాస్, పోలిశెట్టి సత్తిబాబు, బోయిడి శ్రీను, అడ్డాల బాబి, దాసరి కృష్ణాజి, చేన్నంశెట్టి నాగు, గుగ్గిలపు శివరామకృష్ణ, దివి సత్యన్, బల్ల సత్తిబాబు, పులపర్తి సుబ్బారావు, ఉలిశెట్టి మూలస్వామి, పిల్ల శ్రీహరి, భూపతి వేణు, మేడిది ప్రభాకర్, తెలగంశెట్టి సూరిబాబు, కొణిదల శ్రీను, ముక్కు గిరి, తెలగంశెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు జిల్లా వ్యాప్తంగా పీజిఆర్ఎస్ రద్దు



**భీమవరం,మేజర్ న్యూస్ :** అల్పపీడనం కారణంగా వాతావరణ శాఖ రానున్న మూడు రోజులు అధిక వర్షాలు హెచ్చరికల నేపథ్యంలో 18వ తేదీ సోమవారం నిర్వహించాల్సిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగ రాణి తెలిపారు. జిల్లా, డివిజన్,మండల స్థాయిల్లో జరగాల్సిన పిజి ఆర్ యస్ రద్దు సమాచారాన్ని జిల్లా ప్రజలు గమనించి సహకరించవలసిందిగా కలెక్టర్ కోరారు.

# నేడు అధిక వర్షాలు హెచ్చరిక నేపథ్యంలో పీజిఆర్ఎస్ రద్దు

**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:** అల్పపీడనం కారణంగా వాతావరణ శాఖ రానున్న మూడు రోజులు అధిక వర్షాలు హెచ్చరికల నేపథ్యంలో రేపు 18వ తేదీ సోమవారం నిర్వహించాల్సిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను జిల్లా కలెక్టర్ వారి ఆదేశములు ప్రకారము రద్దు చేయడం జరిగింది కావున పట్టణ ప్రజలు పి జి ఆర్ ఎస్ కార్యక్రమం రద్దు విషయము గమనించి సహకరించాలని పురపాలక సంఘ కమిషనర్ ఏసుబాబు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# పెరికే ఫౌండేషన్‌కు మంత్రి పార్థసారథిచే ప్రశంసా పత్రం



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** పెరికె ఫౌండేషన్ చేసిన సేవా కార్యక్రమాలకు ఫౌండేషన్ అధినేత పెరికె వరప్రసాదరావుకు మంత్రి కొలుసు పార్థసారథిచే బెస్ట్ సోషల్ వర్కర్ అవార్డు అందుకున్నారు. విజయవాడలోని వరద బాధితులకు అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని, అనేక మెడికల్ క్యాంపులు నిర్వహించడం జరిగిందని,టెట్రా మిల్క్,బిస్కెట్స్ పంపిణీ చేయడం జరిగిందని వరప్రసాదరావు తెలిపారు. అదేవిధంగా ఉభయగోదావరి జిల్లాలో అనేక ఉచిత మెడికల్ క్యాంప్స్ నిర్వహించడం జరిగిందని, పర్యావరణ పరిరక్షణ కోసం పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని వివరించారు. ఈ అవార్డు మరింత బాధ్యతలు పెంచాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, జిల్లా ఎస్పీ కే ప్రతాప్ శివ కిషోర్, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారని తెలిపారు.

# నేటి నుంచి చించినాడ బ్రిడ్జి పై ట్రాఫిక్ నిలుపుదల





**యలమంచిలి, మేజర్ న్యూస్:** వశిష్ట గోదావరినది పై చించినాడ వంతెనకు మరమ్మత్తుల నిమిత్తం నేటి నుంచి పూర్తిస్థాయిలో వాహన రాకపోకలను నిలుపుదల చేస్తున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

ఈనెల.18,19, తేదీల్లో బ్రిడ్జికి బేరింగ్ రీప్లేస్మెంట్ వేస్తున్న కారణంగా ఆ రెండు రోజులు పాటు ట్రాఫిక్ నిలుపుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు18,19 తేదీల్లో రెండు రోజులపాటు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఏడు గంటల వరకు పూర్తిగా వాహనాలు రాకపోవాలను నిలుపుదల చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు.

# వైసిపి నుండి జనసేనలో 500 మంది చేరిక





**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం పట్టణంలో 500 మంది వైఎస్ఆర్సిపి నాయకులు జనసేన పార్టీ కండవా కప్పుకున్నారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బొడ్డు సాయిబాబా, తాడేపల్లిగూడెం నియోజకవర్గ రెడ్డి సంఘం అధ్యక్షులు ఛాంబర్ ఆఫ్ కామర్స్ కోశాధికారి నాగేందర రెడ్డి వారి అనుచరులతో 500 మంది జనసేన పార్టీలోకి చేరారు. ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ వారికి జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బొలిశెట్టి మాట్లాడుతూ ఎన్నో విలువలతో కూడిన పార్టీ జనసేన పార్టీ అని పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు ప్రజల అభ్యున్నతికి పాటుపడే పార్టీ జనసేన పార్టీ అని కొనియాడారు. ప్రతి కుటుంబానికి నేను పెద్ద కొడుకుల ఉంటానని అన్నారు నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా నా ఇంటి తలుపులు ఎప్పుడు తెరచే ఉంటాయని తెలిపారు ఇప్పటికే నియోజకవర్గంలో అనేక రోడ్లు వేసామని, పి ఫోర్ లో భాగంగా క్రికెట్ స్టేడియం స్విమ్మింగ్ పూల్, జడ్పీ స్కూల్ ప్రాంగణ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. రెండు కోట్లతో టౌన్ హాల్ కడతామని, 2 కోట్ల 45 లక్షల రూపాయలు ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ డబ్బులు ఇచ్చామని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి నేను ఎంతో కష్టపడుతూ ఉంటే ప్రజలు సాగనంపిన ఘనుడు కొట్టు ప్రెస్ మీట్లు పెట్టి అసత్యాలు పలుకుతున్నారని అన్నారు. తాడేపల్లిగూడెం కి ఎయిర్పోర్ట్ వస్తుందని ప్రజలు ఆనందిస్తుంటే రైతులు చేత కోర్టులో కేసులు వేయమని రైతుల్ని రెచ్చగొడుతున్నారని అన్నారు. సామాన్య ప్రజానీకం నుండి పెద్ద స్థాయి వరకు కే టాక్స్ లేనిదే పనులే జరగలేదని ఎద్దేవా చేశారు కొట్టు బాధితుల సంఘం లిస్టు సిద్ధంగా ఉందని కొట్టు నాతో పాటు ప్రజల మధ్యలోకి వస్తే ఎవరి అవినీతి ఎంతో బట్టబయలు చేస్తానని సవాల్ విసిరారు.కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక 80శాతం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి సూపర్ హిట్ అయిందని కొనియాడారు కూటమి ప్రభుత్వంలో నరేంద్ర మోడీ ఆశీస్సులతో చంద్రబాబు నాయకత్వంతో పవన్ కళ్యాణ్ సహాయ సహకారాలతో రాష్ట్రం అభివృద్ధి సంక్షేమం రెండుకళ్ళల పరుగులు తీస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశి, తాడేపల్లిగూడెం మండల అధ్యక్షుడు అడప ప్రసాద్, పెంటపాడు మండలం అధ్యక్షుడు పుల్ల బాబి, తోటరాజ, సబ్జా సుబ్బు, చాపల రమేష్,పైపోయిన రఘు,పైబోయిన వెంకట రామయ్య,పాలూరి వెంకటేశ్వరరావు,అడబాలనారాయణమూర్తి, ముత్యాల ఆంజనేయులు, లక్ష్మణ రెడ్డి, గుండుమోగుల సురేష్, మలపాక చిట్టి, రైతు సోమరాజు,నిమ్మకాయలసత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ఇంచార్జ్ గోపాలరావుని పరామర్శించిన ఎంబీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు పెండ్ర వీరన్న



వీరవాసరం, నర్సాపురం,మేజర్న్యూస్ : పాలకొల్లు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గుడాల గోపాలరావు (గోపి) సోదరుడు వెంకటసుబ్బయ్య (చిన్న) ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి ఎంబీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పెండ్ర వీరన్న వీరవాసరం మండలం తలతాడి తిప్ప వారి స్వగ్రాహానికి వెళ్లిగుడాల వెంకటసుబ్బయ్య చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన సోదరుడైన గుడాల గోపాలరావు ని పరామర్శించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో సంచార జాతుల సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారు గంట వెంకన్న,వైసిపి క్రిస్టియన్ మైనారిటీ జిల్లా అధ్యక్షులు కుంచనపల్లి వెనిస్తాన్ బాబు, దొడ్డుపట్ల సర్పంచ్ ఓదూరి భాస్కరరావు, అబ్బిరాజుపాలెం సర్పంచ్ కామిశెట్టి సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై ఎన్నో పోరాటాలు చేసిన ఏపీయూడబ్ల్యూజే




తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ : జర్నలిస్టుల హక్కులకోసం, సంక్షేమం కోసం ఎన్నో పోరాటాలు సాగించిన చరిత్ర ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) సొంతమని, సమస్యల పరిష్కారానికి ఇక ముందు కూడా రాజీలేని పోరాటాలు సాగిస్తుందని యూనియన్ నేతలు ఉద్ఘాటించారు. యూనియన్ 69 వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం చారిత్రాత్మక గాంధీ మండపం వద్ద యూనియన్ పతాకాన్ని సీనియర్ పాత్రికేయుడు షేక్ ఖాదర్ మొహిద్దీన్ ఎగురవేశారు. ఐ.జే.యూ జాతీయ కార్యదర్శి డి.సోమసుందర్ మాట్లాడుతూ 1957 ఆగష్టు 17న ఆవిర్భవించిన ఏపీయుడబ్ల్యూజే గత 68 ఏళ్లుగా జర్నలిస్టులకు సంబంధించిన ఎన్నో సమస్యలను పరిష్కరించిందన్నారు. జర్నలిస్టులు ఈనాడు అనుభవిస్తున్న అక్రెడిటేషన్ , హెల్త్ కార్డ్, బస్ పాస్, వంటి అన్ని సదుపాయాలూ ఏపీయూడబ్ల్యూజే సాధించిన వేనన్నారు. పలు పత్రికలు మూతబడినప్పుడు సిబ్బందికి రావాల్సిన పరిహారాలు సాధించేందుకు యూనియన్ చేసిన కృషి ఫలించిందని అన్నారు. యడ్లపల్లి మురళీకృష్ణ మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కులకోసం నిరంతరం కృషిచేస్తున్న సంస్థ ఏపీయూడబ్ల్యూజే మాత్రమేనన్నారు. జిల్లా కార్యదర్శి గజపతి వరప్రసాద్ మాట్లాడుతూ ఏపీయూడబ్ల్యూజే స్థాపనలో జిల్లా వాస్తవ్యులు స్వాతంత్ర్య సమరయోధులు మంగళంపల్లి చంద్రశేఖర్ కీలకభూమిక పోషించారని, యూనియన్ తొలి అధ్యక్షునిగా విశేష సేవలు అందించారనీ, వారి స్ఫూర్తితో యూనియన్‌ను పటిష్టం చేయాలని కోరారు. ప్రెస్ క్లబ్ కార్యదర్శి గొలిమే బుజ్జిబాబు, ఎలక్ట్రానిక్ మీడియా మాజీ అధ్యక్షుడు పాలడుగు సతీష్, ప్రెస్ క్లబ్ పూర్వ కార్యదర్శి చిట్యాల రాంబాబు, తదితరులు మాట్లాడారు.

కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.వి.లక్ష్మయ్య, ప్రెస్ క్లబ్ కోశాధికారి శీలి రాజు, సీనియర్ పాత్రికేయులు ఎవి రామరాజు, తేతలి గంగాధరరెడ్డి, యద్దనపూడి సుబ్బారావు, కళింగ లక్ష్మణరావు, పెనుగొండ శ్రీనివాసరావు,మైలవరపు రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ సేవకు రండి

**ఎమ్మెల్యే బాలరాజును ఆహ్వానించిన గౌడ సంఘం నాయకులు**



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** జీలుగుమిల్లిలో కొలువై ఉన్న శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి సేవకు రావాలని పోలవరం శాసన సభ్యులకు చిర్రి బాలరాజును గౌడ్ సంఘం నాయకులు ఆహ్వానించారు. ఈనెల 24, 25 తేదీలలో శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి సేవ ను ఘనంగా నిర్వహిస్తున్నామని ఆ కార్యక్రమంలో పోలవరం శాసనసభ్యులు బాలరాజు ఆలయానికి వచ్చి అమ్మవారిని దర్శించుకోవాలని కోరినట్లు వెల్లడించారు. పరిసర గ్రామాల ప్రజలు అమ్మవారిని దర్శించుకొని అమ్మవారి కరుణ కటాక్షాలు పొందాలని ఆలయ కమిటీ సభ్యులు, గౌడ సంఘం ప్రతినిధులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రతినిధులు ఉలవల ముత్యం, యాండ్ర రాజేంద్ర, కొప్పుల వెంకటేశ్వరరావు, నారగాని బుజ్జి, చిట్టిబొమ్మ సత్యనారాయణ, కొప్పుల దుర్గారావు, బలగాని ముత్యం తదితరులు పాల్గొన్నారు.

## బహుజనులు ఐక్యంగా రాజ్యాధికారం సాధించాలి

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గెడ్డం సంపత్ రావు**



**ఏలూరు, మేజర్ న్యూస్ :** ఏలూరులోని ప్రయివేటు ఫంక్షన్ హాలులో బహుజన్ సమాజ్ (బిఎస్పీ)పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిఎస్పీ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గెడ్డం సంపత్ రావు మాట్లాడుతూ పాలితులుగా ఉన్న ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీలంతా ఐక్యంగా ఉండి పాలకులుగా మారాలని కోరుతూ రాబోయే రోజుల్లో అంబేడ్కర్ ఆలోచనా విధానంతో, కాన్షీరామ్ పనివిధానంతో బీఎస్పీ పార్టీ ని బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నామని వివరించారు. ఆధిపత్య కులాల పార్టీలకు ధీటుగా బిఎస్పీ పార్టీ ఒక్కటే ఈ రాష్ట్రంలో నిలబడగల సత్తా ఉన్న ఏకైక పార్టీ అని పేర్కొన్నారు.జిల్లా అధ్యక్షుడు సిర్రా భరత్,సీనియర్ నాయకుడు నేతల రమేష్ బాబు, అలుగల సాయిరాజ్, కర్రే అంబేద్కర్, అందుగుల రత్నకాంత్, కొత్తల పూర్ణ మల్లిఖార్జున్, కర్రే ప్రదీప్,మారగాని సాయిబాబు కే నాగేంద్ర బాబు వీ త్రినాథ్ రంగ శ్రీకాంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## చదువు ద్వారానే ఉన్నత స్థాయికి



**బుట్టాయిగూడెం, మేజర్ న్యూస్:** చదువు ద్వారానే ఉన్నత స్థాయికి ఎదిగి అభి వృద్ధి చెందగలమని సెయింట్ మార్క్ లూథరన్ చర్చ్ ప్యారిస్ పాస్టర్ ఆమెన్ అన్నా రు. కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైన నిన్న రమేష్‌ని స్థానిక సెయింట్ మార్కులు చర్చి దేవాలయంలో ఆది వారం సన్మానించారు. ఈ సంద ర్భంగా పాస్టర్ ఆమెన్ మాట్లాడు తూ ప్రతి ఒక్కరు కష్టపడి చదువు కోవాలని చదువు ద్వారా అభివృద్ధి సాధించగలమని తెలియజేశారు. చదువుకున్న ప్రతి ఒక్కరు ఆయా రంగాల్లో ఉన్నత స్థాయిలోకి ఎదగాలన్నారు. కుటుంబంలో ఒకరు ఉద్యోగం చేస్తే ఆ కుటుంబంలో వెలుగులు నిలుస్తాయని తద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని ఆయన పేర్కొన్నారు. అనంతరం సంఘస్తులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్యారిష్ డెలిగేట్ కాశీ విమల కుమారి, ఫార్మా డెలిగేట్ ఉబ సూర్యప్రకాశరావు, ట్రెజరర్ బుడుపుల మాలిని, పీసీసీ మెంబర్ కట్ట రత్నకుమారి, గుర్రం యోహాను, మద్ద ఆనంద్, నాన్న కుమారి,నున్న రాజు తదితరులు ఉన్నారు.

# శుభకార్యాలలో వధూవరులను దీవించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు





**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్** పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఆదివారం పలు శుభకార్యాలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. పాలకొల్లులోని ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ మాత్యులు నిమ్మల రామానాయుడు కుమార్తె నిచ్చితార్థం వేడుకలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. జీలుగుమిల్లి మండలంలోని పాకలగూడెం గ్రామంలో ఓజీల ఫంక్షన్ కు హాజరైన ఎమ్మెల్యే బాలరాజు చేప వెంకటేష్ కుమార్తె ను దీవించారు. ములగలంపల్లి గ్రామానికి చెందిన వల్లూరి రంగారావు కుమారుడు రాజు వివాహానికి హాజరై నవ వధూవరులను దీవించారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాలకు వచ్చిన ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే బాలరాజు అక్కడ ఉన్న వారందరినీ ఎలా ఉన్నారు. అంతా క్షేమమేనా, సమస్యలు ఏమైనా ఉంటే చెప్పండి అంటూ అందరి దగ్గరికి వెళ్లి ఆప్యాయంగా పలకరించారు. ఆ సంఘటన చూసిన కొందరు తాను ఒక శాసన సభ్యుడిని అనే విషయాన్ని ప్రజల్లోకి రాగానే బాలరాజు మర్చిపోతారు అంటూ చర్చించుకోవడం గమనార్హం. ప్రజలతో మమేకమై ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల ఉపాధ్యక్షులు కొప్పుల శ్రీకాంత్, ఎంపీటీసీ నాని శ్రీనివాస్,టిడిపి బీసీ సెల్ మండల అధ్యక్షులు తోట బాలు, పేరాబత్తుల డేవిడ్ రాజు, గంగిరెడ్డి రాఘవయ్య, పేరాబత్తుల నాగేశ్వరరావు,పేరాబత్తుల సుబ్బారావు, చిక్కాల శోభన్ బాబు, గంటా రమణ తదితరులు పాల్గొన్నారు.

# నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే, అధికారులు





**పెంటపాడు, మేజర్‌న్యూస్:** పెంటపాడు మండలం వల్లూరుపల్లి దర్శిపర్రు బోడపాడు కే పెంటపాడు మాంజిపాడు యానాలపల్లి పడమర విప్పర్రు, పరిమళ ప్రాంతాలలో కొద్ది రోజుల క్రితం విస్తారంగా కురిసిన వర్షాల వల్ల పంట పొలాలు నీటి మునిగాయి. వీటిని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాసు అధికార యంత్రాంగంతో వెళ్లి రైతులను పరామర్శించారు. గడిచిన నాలుగు రోజులుగా నీట మునిగిన పంట కుళ్ళిపోయిందని ఇప్పుడు మరో పంట వేసే అవకాశం లేకపోయిందని రైతులు వాపోయారు. ఈ క్రమంలో మరో నాలుగు రోజులు పాటు వర్షాలు ఉన్న కారణంగా మరో పంట వేసేందుకు అవకాశం లేని కారణంగా పెంటపాడు మండలానికి చెంది సుమారు 7300 ఎకరాల పంట నష్టాన్ని ఉన్నతాధికారులకు రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు తెలియజేస్తానని బొలిశెట్టి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. ఎకరానికి 210 రూపాయలు భీమా చేసుకుంటే ధైర్యంగా ఇంట్లో పడుకునే పరిస్థితి, కష్టం వచ్చినప్పుడు బాధపడే కంటే భీమాచేసుకుని ఉండాలి అని సూచించారు. మన ప్రాంత అభివృద్ధి కోసం అవసరమైతే చందాలు వేసుకొని అయినా సరే అభివృద్ధి చేద్దామని సూచించారు. మున్సిపాలిటీలో నిధులు లేవు, పంచాయతీలో నిధులు లేవు, మార్కెట్ యార్డులో నిధులు లేవు చంద్రబాబు నాయుడు చాకచక్యంగా పరిపాలన చేస్తున్నారు. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షం వల్ల పంటలు నీట మునుగుతున్నాయని మొరగుబోతులను పరిశుభ్రం చేసుకోవాల్సిన అవసరం ఆవశ్యకత మనకుందాన్ని సూచించారు. వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ 13వ తేదీ స్వల్ప సమయంలో 13 సెంటీమీటర్ల వర్షం కురవడం 7,300 ఎకరాల పంట నీట మునిగిందని, అది నేటికీ మనకు లోనే ఉండడంతో పంట మొత్తం దెబ్బతిన్నదని తెలియజేశారు. మార్టేరు వ్యవసాయ క్షేత్రం నుండి సైంటిస్టులను పిలిపించి వారి సూచన మేరకు తదుపరి చర్యలు తీసుకుందామని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కిలపర్తి వెంకటరావు, పసల కొండ, పుల్లా బాబి, వ్యవసాయ అధికారులు, ఎమ్మార్వో ఎండిఓ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేయాలి





ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, ప్రభుత్వ సలహాదారు ఎంఏ షరీఫ్, కాపు కార్పొరేషన్ చైర్మన్, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు

**నర్సాపురం రూరల్, మేజర్‌న్యూస్:** రైతు సంక్షేమమే ధ్యేయంగా చైర్మన్‌లు పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, ప్రభుత్వ సలహాదారు ఎంఏ షరీఫ్, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడులు అన్నారు. ఆదివారం మండలంలోని కొప్పర్రు ప్రాథమిక సహకార చైర్మన్‌గా అందే నరేన్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈసందర్భంగా సొసైటీ ప్రాంగణంలో జరిగిన సభలో వీరు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు.

ప్రభుత్వం అందిస్తున్న సాయం రైతులకు అందేలా నూతన కమిటీలు కృషి చేయాలన్నారు. ఆధునిక యంత్రాలతో వ్యవసాయం చేసి రైతులకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందేలా చూడాలన్నారు. పదవులు పొందిన వారు చిన్నవా, పెద్దవా అని కాకుండా అంకితభావంతో పనిచేస్తే ఉన్నత స్థితికి ఎదగడానికి దోహద పడతాయన్నారు. కొప్పర్రు సొసైటీ మాజీ అధ్యక్షుడు, గ్రామ పెద్ద అందే పిచ్చయ్య వంటి నాయకులను కొత్తగా పదవి బాధ్యతలు చేపట్టిన వారు ఆదర్శంగా తీసుకుని పని చేయాలన్నారు. డి సి ఎం ఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ, మాజీ ఎమ్మెల్యేలు కొత్తపల్లి జానకిరామ్, బందారు మాధవ నాయుడు, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు మైల వసంతరావు తదితరులు మాట్లాడారు. పీఏసిఎస్ చైర్మన్ గా నరేన్, డైరెక్టర్స్ గా కడలి మసేనురావు, మెరుగుమువ్వల భాస్కర రామస్వామిలు ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నల్లి వరలక్ష్మీ జేమ్స్, ఉప సర్పంచ్ అందే కవి కుమార్, ఎంపీటీసీ పత్తి లక్ష్మీ సంపూర్ణ, సొసైటీ కార్యదర్శి దొడ్డ లక్ష్మణరావు, గ్రామ పెద్దలు పోలిశెట్టి మధు, ముక్కు బాబూరావు, బాపూజీ, పిప్పళ్ళ సత్యశ్రీ, అందే అమర్, యాదంరెడ్డి సూరిబాబు, తిరుమాని ఏడుకొండలు, బులి సత్యం, చింతపల్లి శ్రీనివాస్, నళిని పోలిశెట్టి, అరుణ అంబటి తదితరులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్, క్లీనర్ దుర్మరణం



**కొయ్యలగూడెం,రూరల్ మేజర్‌న్యూస్:** కొయ్యలగూడెం మండలంలో శనివారం అర్ధరాత్రి సమయంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాదంలో లారీ డ్రైవర్, క్లీనర్ మీదుగా మరొక లారీ వెనుక నుంచి వేగంగా దూసుకు వెళ్లడంతో ఇరువురు అక్కడికక్కడే మృతి చెందారు. దేవరపల్లి – తల్లాడ రహదారిపై బయ్యన్నగూడెం గ్రామ శివారు పవర్ గ్రిడ్ సమీపంలో పాలకొల్లు నుండి తెలంగాణ రాష్ట్రానికి కొబ్బరిబొండాల లోటుతో వెళ్తూ మార్జిన్ దాటి లారీని ప్రక్కకు ఆపి కొబ్బరి బొండాల లోడును సరిచేస్తుండగా, అదే మార్గంలో కలకత్తా నుండి హైదరాబాద్ వైపు వెళుతున్న లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా నడపడం వల్ల కొబ్బరి బొండాలా డ్రైవరు, క్లీనర్ల మీదుగా దూసుకు వెళ్లడంతో ఈ దుర్ఘటన జరిగింది.ఇరువురు కాళ్లు చేతులు విరిగి మృతదేహాలు నుజ్జు నుజ్జుగా అయి మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా పడి ఉన్నాయని, చెప్పారు. ప్రమాదంలో మరణించిన లారీ డ్రైవర్ ఉండి రాజేష్ (30) ఆచంట మండలం కరుగోరుమిల్లి గ్రామ వాసి , క్లీనర్ ది ఆచంట మండలం కోడేరు గ్రామానికి చెందిన తొడదాసి లక్ష్మణరావు(35)గా గుర్తించామని ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. మృతదేహాలను జంగారెడ్డిగూడెం ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నకు పంపించారు..శవ పరీక్షల అనంతరం మృతదేహాలను వారి బంధువులకు అప్పగించారు. ఎస్సై చంద్రశేఖర్ కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## రమేష్ నాయుడుకు ప్రతిష్టాత్మకమైన డాక్టరేట్ ప్రధానం



**నర్సాపురం, మేజర్‌న్యూస్**:పట్టణ ప్రముఖుడు, జనసేన పార్టీ యువ నేత, కంచన చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంచన రమేష్ నాయుడు ఇంటర్నేషనల్ పీస్ కౌన్సిల్ అవార్డు( 2025) అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవా సంస్కర్తలకు డాక్టరేట్ ప్రధానం చేశారు. అందులో భాగంగా నరసాపురం చెందిన కంచన రమేష్ నాయుడుకు యునైటెడ్ నేషన్ ఇంటర్నేషనల్ పీస్ కౌన్సిల్ వారిచే పాండిచ్చేరిలోని షెల్ బెగా హోటల్ అండ్ కన్వర్షన్ సెంటర్‌లో శనివారం జరిగినకార్యక్రమంలో ప్రధానం చేశారు. ముఖ్య అతిథులు గోపి కన్సన్, ప్రభువు రాజేంద్ర ,జార్జ్ ఫ్రెండ్ పీటర్ తదితర ప్రముఖుల చేతుల మీదుగా రమేష్ నాయుడు డాక్టరేట్‌ను అందుకున్నారు. ఇటీవల మాజీ రాష్ట్రపతి జ్ఞాని జైల్ సింగ్ అవార్డును కూడా గత కొద్ది రోజుల క్రితం అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులుఆయనను అభినందించారు.

## వైసీపీ నుండి జనసేనలో చేరిన ఎంపీటీసీ



**నరసాపురం రూరల్, మేజర్‌న్యూస్**: మండలంలోని మల్లవరం ఎంపీటీసీ ఇంజేటీ మేరీ రత్నం వైస్సార్సీపీ పార్టీనుండి జనసేనలో చేరారు. ఆదివారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ సమక్షంలో జనసేన పార్టీ కండువా వేసుకున్నారు. ఎంపీటీసీ తో పాటు గ్రామంలోని పలువురు పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి వెంకటేశ్వర రావు ఆకన చంద్రశేఖర్, వలవల నాని మైల వసంతరావు నిప్పులేటి తారక రామారావు బందేల రవీంద్ర వల్లభ రెడ్డి రామకోటి జడ్డు మల్లికార్జునరావు, పిల్లి వెంకటేశ్వరరావునియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఏవో భవాని



ఆగిరిపల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధి వివిధ గ్రామాలలో ఆదివారం మండల వ్యవసాయ అధికారి జె భవాని ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ తనిఖీలో భాగంగా ఆగిరిపల్లి, నెక్కలం గొల్ల గూడెం, కొత్త ఈదర గ్రామాలలో ఎరువుల దుకాణములు ను తనిఖీ చేశారు. ఎరువుల డీలర్లు కి మండల వ్యవసాయ అధికారి పలు సూచనలు చేస్తూ,అందరూ ఈపాస్ మిషన్ ద్వారా బయోమెట్రిక్ విధానంలోనే ఎరువులను విక్రయించాలని తెలిపారు. డీలర్లు అందరూ అధికృత డిస్ట్రిబ్యూటర్ల ద్వారా మాత్రమే స్టాక్ ను పొంది, రైతుకు విక్రయించాలని సూచించారు. డీలర్లు అందరూ విక్రయించిన ఎరువులకు విధిగా ప్రతి రైతుకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలి అని, డీలర్లు అందరూ స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్‌ల నిర్వహణ సక్రమంగా చేయాలని,డీలర్లు ఎవరూ యూరియా కృత్రిమ కొరత సృష్టించవద్దని,యూరియా అమ్మకం చేసేటప్పుడు డీలర్లు ఎవరూ యూరియాతో పాటుగా ఎంటువంటి వాటిని లింక్ చేసి అమ్మరాదని,అట్లు అమ్మకం జరిపిన డీలర్లపై చర్యలు తీసుకొంటామని హెచ్చరికలు జారి చేశారురైతులందరూ తాము కొనుగోలు చేసిన ఎరువులకు తప్పనిసరిగా డీలర్ల వద్ద నుండి బిల్లులు పొందాలని అన్నారు.పై నిబంధనలను అనుసరించి డీలర్లు అందరూ విక్రయాలను జరపాలని తెలిపారు.మండలములో యూరియా తోపాటుగా అన్ని ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలియచేశారు.మండలములో సొసైటీలు మరియు రిటైల్ డీలర్ల వద్దయూరియా 50.490 డిఏపి 14.650 సూపర్ ఫోస్ఫేట్ 128.50పోటాష్ 26.40కాంప్లెక్స్ ఎరువులు 226.50 టన్నులు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి తెలియచేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు బి. శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంకు కృతజ్ఞతలు



పెనుమంట్ర,మేజర్‌న్యూస్: ప్రభుత్వం స్త్రీ శక్తి పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆచంట నియోజకవర్గంలో ప్రారంభించిన సందర్భంగా శాసనసభ్యులు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ కి మహిళలు తరపున పెనుమంట్ర మండల తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు భూపతి రాజు రాధా దేవి కృతజ్ఞతలు తెలియజేసారు, ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సూపర్ సిక్స్ పథకాలు అమలు భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యా , ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మాట ప్రకారం ప్రతి పథకం అమలు చేస్తున్నారని, మహిళలను ఎంతో ఆదరిస్తూ పథకాల విషయంలో కూడా మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, పవన్ కళ్యాణ్‌కి, లోకేష్‌కి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా లోకమంతా రుణపడి ఉంటారని తెలియజేసిన పెనుమంట్ర మండల తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు భూపతి రాజు రాధ దేవి. ప్రతి మహిళ రాష్ట్రంలో ఉచిత బస్సు ప్రయాణంలో రాష్ట్ర నలుమూలలలో ఎక్కడికైనా వెళ్లడానికి అవకాశం కల్పించడానికి, ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న నారా లోకేష్‌కి ప్రత్యేక ధన్యవాదాలు, మహిళలందరూ మీరు బస్సులో ప్రయాణించేటప్పుడు మీ దగ్గర ఉన్న ఆధార్ కార్డు లేదా పాన్ కార్డు, రేషన్ కార్డు, గుర్తింపు కార్డు తప్పనిసరిగా బస్ కండక్టర్ కి చూపించాలన్నారు.

## హెూప్ మినిస్ట్రీస్ సంస్థవారిచే కుట్టు మిషన్లు పంపిణీ

మహిళలకు ఆర్థిక భద్రత కోసమే




జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కుట్టు మిషన్లు పంపిణీ చేపడుతున్నట్లు హెూప్స్ మినిస్ట్రీస్ సంస్థ ప్రతినిధులు, సర్పంచ్ సున్నం ఉషారాణి, సొసైటీ చైర్మన్ అక్కి శెట్టి ప్రసాద్, టిడిపి నాయకులు తమ్మిన సాంబ, చిలక పండు పేర్కొన్నారు. ఆదివారం దర్భ గూడెం గ్రామంలో 40 మంది మహిళలకు సబ్సిడీపై కుట్టు మిషన్ల పంపిణీ చేశారు. మహిళలు స్వసక్తితో ఎదగాలని సబ్సిడీపై కుట్టు మిషన్లు అందజేస్తున్నట్లు చెప్పారు. తమకు సహాయంగా నిలిచిన హెూప్ మినిస్ట్రీస్ అధినేత గద్దం సామ్యూల్ జాషువాకు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.

## పాలకొల్లులో 28 మందిని కరిచిన పిచ్చికుక్క





పాలకొల్లు,మేజర్‌న్యూస్: పాలకొల్లు మహాత్మా గాంధీ మెయిన్ రోడ్డు లో పిచ్చి కుక్క సైర్యవిహారం28 మందిని కరిచి గాయ పరిచింది, పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు. పిచ్చికుక్కను బంధించిన మున్సిపల్ అధికారులు. బాధితులకు మెరుగైన వైద్యం అందించినట్లు డాక్టర్ సుష్మ తెలిపారు.

## పాస్టర్ ప్రకాష్ గంటెల మృతి క్రైస్తవ సమాజానికి తీరని లోటు

పోలవరం నియోజకవర్గ పాస్టర్ల జెఏసి



టి.నరసాపురం,మేజర్‌న్యూస్ : ప్రముఖ దైవజనులు ప్రొఫెసర్ ప్రకాష్ గంటెల అకాల మరణం క్రైస్తవ సమాజానికి తీరని లోటని పోలవరం నియోజకవర్గ పాస్టర్ల జాయింట్ యాక్షన్ కమిటీ (జెఏసి) కార్యదర్శి కురసం నిరీక్షణరావు అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ప్రకాష్ గంటెల మృతి ని పురస్కరించుకుని మండల పాస్టర్ల జెఏసి సెక్రెటరీ బి. కిషోర్ ఆధ్వర్యంలో ఆదివారం గురువాయిగూడెంలో నిర్వహించిన సమావేశంలో పాస్టర్లు ప్రకాష్ గంటెల మృతికి సంతాపం తెలిపారు.

ఈ సందర్భంగా కె. నిరీక్షణ రావు మాట్లాడుతూ గుంటూరుకు చెందిన ప్రకాష్ గంటెల అంతర్జాతీయ క్రైస్తవ వేదికలపై ప్రభోదకునిగా క్రైస్తవ సమాజాన్ని ఉజ్జీవ పరిచారని,అంతే కాక సామాజిక సేవలతో పాటు ప్రొఫెసర్‌గా పని చేశారని పలు డిబేట్లలో వక్తగా పాల్గొన్నారని తెలిపారు.

ఆయన ఈనెల 15న అనారోగ్యంతో మృతిచెందారని, అటువంటి దైవజనున్ని కోల్పోవటం క్రైస్తవ సమాజానికి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని. కుటుంబానికి ఆదరణ కలగాలని,ఆయన చేస్తున్న పరిచర్యలు కొనసాగాలని పాస్టర్ లందరూ ప్రార్థించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల జెఏసి పాస్టర్లు బ్రదర్ జి.జ్ఞాన్‌రాజు, టి.అకుల, ప్రసన్న రాజు, బి.రమేష్, కె.జాన్, దానియేలు తదితరులు పాల్గొన్నారు.

## షుగర్‌ను అదుపులో పెట్టుకోవాలి



పాలకోడేరు,మేజర్‌న్యూస్:షుగర్ వ్యాధి ఉన్న వాళ్ళకే వేరికోస్ వీన్స్ సమస్యలు వస్తాయని కనుక షుగర్ ను అదుపులో ఉంచుకోవడం చాలా అవసరం అని ఎండో వాస్క్యులర్ సర్జన్ డా.జి వీ.ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆదివారం శృంగవృక్షం ఆర్య వైశ్య కల్యాణ మండపంలో నిర్వహించిన వైద్య శిబిరంలో సుమారు వంద మందికి వైద్య సేవలు అందించారు.

ఉచితంగా కలర్ డాప్లర్ పరీక్షలు చేసి, శస్త్రచికిత్సలు అవసరమైన వారిని గుర్తించారు.వీరందరిని బుధవారం హైదరాబాద్ తీసుకువెళ్లి ఉచితంగా ఆపరేషన్ లు చేస్తామని అన్నారు.ప్రకృతి ఆహారాన్ని నియమబద్ధంగా తీసుకోవడం ద్వారా షుగర్ వ్యాధిని అదుపులో పెట్టుకోవచ్చని అన్నారు.

ఈ శిబిరంలో ఆర్య వైశ్యసంఘం అధ్యక్షుడు గ్రంధి రాజా సెక్రెటరీ సోము సాయి కృష్ణ, ఉపాధ్యక్షుడు పూర్ణారావు, యానాదిశెట్టి, రాము తదితరులు పాల్గొన్నారు.

# స్ఫూర్తి దాత మెగాస్టార్ చిరంజీవి

# జనసేన ఇన్చార్జి, జోనల్ ఆర్టీసీ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు





ఏలూరు,మేజర్‌న్యూస్: పద్మభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాలు ఏలూరు చిరంజీవి యువత ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి. సేవా స్ఫూర్తిని ప్రేరణగా తీసుకున్న చిరంజీవి యువత, మెగా అభిమానులు వారం రోజులపాటు వేరువేరు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ క్రమంలోనే ఆదివారం 46వ డివిజన్ ఆదివారం లో చిరంజీవి యువత అధ్యక్షులు శానం శ్రీరామకృష్ణమూర్తి పర్యవేక్షణలో మెగా రక్తదాన శిబిరం, ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. సుమారు 50 మందికి పైగా మెగా అభిమానులు రక్తదానం చేశారు.ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ మెగాస్టార్ సేవా గుణాన్ని స్ఫూర్తిగా తీసుకుని అభిమానులు చేస్తున్న ఈ సేవా కార్యక్రమాలు అందరికీ ఆదర్శనీయమని అన్నారు. ఉచిత మెడికల్ క్యాంపు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన చిరంజీవి యువతను ప్రత్యేకంగా అభినందించారు.

మెగాస్టార్ చిరంజీవికి ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఆగస్టు 22 వరకు ప్రతిరోజు ఒక వినూత్నమైన సేవా కార్యక్రమాన్ని చేపట్టాలన్న ఆలోచనతో అభిమానులు ముందుకు రావడం సమాజానికి ఆదర్శం అని అన్నారు. కార్యక్రమంలో చిరంజీవి యువత అధ్యక్షులు శానం శ్రీరామకృష్ణమూర్తి, పి.జగన్, సురేష్ మాస్టర్, ఈ.పవన్, దేవరపల్లి పెదబాబు, కట్టా ఆది, నరేష్, పండు నాయుడు, తుంపాల ఫణి, కోమకుల శ్రీను, కరణం లోకేష్, లొట్టు రమేష్, రామ్ లక్ష్మణ్, డి.రాజు, శానం ఉదయ్ సాయి, దేవా బత్తుల అరవింద్, రోహిత్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# అంకమ్మ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి పార్థసారది





**ముసునూరు,మేజర్ న్యూస్ :** ముసునూరు మండలం గోపవరం గ్రామంలో శ్రీ అంకమ్మతల్లి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధికి మొదటిగా మేళ తాలాలతో,బాజా భజంత్రీలతో ఘనంగా స్వాగతం పలికిన గ్రామస్తులు,అనంతరం ప్రత్యేక పూజలు చేసి శంకుస్థాపన చేసిన మంత్రి మాట్లాడుతూ అమ్మ దయతో ఆంధ్ర రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అన్నారు, పాడి పంటలతో ప్రజలంతా సంతోషంగా జీవించాలని మంత్రి పేర్కొన్నారు,అమ్మవారి దయ రాష్ట్రం పై మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై ఉండాలని తద్వారా మంచి పరిపాలన అందించాలని అమ్మవారిని కోరుకున్నట్లు మంత్రి తెలిపారు.అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని అమ్మ వారిని ప్రార్ధించానన్నారు, రాష్ట్ర ప్రజానీకం అంతా పాడి, పంటలతో,సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ అందరి కోసం ప్రార్ధించామన్నారు.

ఈ కార్యక్రమంలో,మండల తెలుగుదేశం పార్టీఅధ్యక్షులు,కూటమి నాయకులు, కార్యకర్తలు,వేద పండితులు స్థానిక ఆలయ కమిటి పెద్దలు పాల్గొని మంత్రి కొలుసు పార్థసారధిని, ఘనంగా సత్కరించిన,గ్రామ పెద్దలు నాయకులు ఈ మల్లాది వారి కుటుంబం, కార్యక్రమంలో కూటమి నాయకులు,గణేష్, రఘు,బుజ్జి,జగ్గయ్య, ఏసుపాదం,తదితరులు, పాల్గొన్నారు.

# భారీ వర్షాల పట్ల ప్రజలు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలి

**– కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ 08816 299181 ఏర్పాటు**

**– అధికారులంతా ప్రధాన కేంద్రాల్లోనే ఉండాలి – సెలవులు రద్దు**



**భీమవరం,మేజర్ న్యూస్ :** వాతావరణ శాఖ భారీ వర్షాలు హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. బంగాళాఖాతంలో మరో రెండు అల్పపీడనాలు ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిందని,దీని కారణంగా ఏపీకి మరో మూడు రోజులు భారీ వర్షసూచన ఉన్నట్టు ప్రకటించడం జరిగిందన్నారు. 11జిల్లాలకు రెడ్ అలర్ట్, 8 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించడం జరిగిందన్నారు. గంటకు 30–40 కి.మీ. వేగంతో తీరం వెంబడి ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని కలెక్టర్ సూచించారు. గోదావరి నదికి వరద ఉధృతి దృష్ట్యా ప్రజలెవ్వరూ నదిలోకి వెళ్లవద్దని,ఈతకు వెళ్లడం, చేపలు పట్టడం వంటివి చేయవద్దన్నారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని,ఎటువంటి ప్రాణ,ధన నష్టం జరగకుండా చూడాలని సూచించారు. ఆర్. డబ్ల్యు.ఎస్. అధికారులు పైప్ లైన్ల ను తనిఖీ చేయాలనీ,మంచినీటి పైప్ లు ఉన్న చోట డ్రైనేజి పైప్ లు లేకుండా చూడాలని, ప్రజలకు సురక్షిత తాగు నీరందించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అత్యవసర మందులు,క్లోరిన్, బ్లీచింగ్ తదితర సామాగ్రితో సిద్ధంగా ఉండాలని తెలిపారు. పారిశుధ్యం బాగుండాలని, ఎక్కడా నీటి నిల్వలు లేకుండా చూడాలని తెలిపారు. వ్యవసాయ అధికారులు, ఇరిగేషన్ అధికారులు వర్షాలు తగ్గే వరకు జాగ్రత్తగా ఉండాలని క్షేత్ర స్థాయి పర్యవేక్షణలు చేస్తూ ఏదైనా సంఘటన జరిగితే వెంటనే చర్యలు తీసుకునేలా ఉండాలని తెలిపారు. అత్యవసర సమయంలో విని యోగం నిమిత్తం మోటార్ బోట్లు, గత ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలన్నారు.మండల స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు జిల్లా యంత్రాంగానికి అత్యవసర సమాచారాన్ని తెలియజేయాలని ఆదేశిం చారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి అధికారులంతా వారి ప్రధాన కేంద్రాల్లోనే ఉండాలని,ఏ ఒక్కరికి సెలవులు మంజూరు చేయడం జరగదని స్పష్టం చేసారు. కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ 08816 299181 ఏర్పాటు చేయడం జరిగిందని, 24/7 డ్యూటీలో సిబ్బంది ఉంటారని, అత్యవసర సేవల కోసం ప్రజలు, అధికారులు కాల్ చేయాలని తెలిపారు.

# శ్రీ షిరిడి సాయి ప్రేమ మందిరం కమ్యూనిటీ హాల్ నిర్మాణం





**– శంకుస్థాపన చేసిన**

**ఎమ్మెల్యే సతీమణి బడేటి మీనా,ఎస్ఎంఆర్ పెదబాబు**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక ఆదివారపేట మార్కెట్ సమీపంలో శ్రీ ప్రేమ సాయి మందిర్ వద్ద ఉన్న కార్పొరేషన్ సంబంధించిన స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య సతీమణి మీనా, కార్పొరేటర్ ఇలియాజ్ పాషా, శ్రీ షిరిడి సాయి ప్రేమ మందిర్ చైర్మన్ ఇసుకపల్లి తాతారావు ఇతర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎంఆర్ పెదబాబు మాట్లాడుతూ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య,నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు శ్రీ షిరిడి సాయి ప్రేమ మందిర్ వారి అభ్యర్థన మేరకు.అక్కడ అవసరాలను గుర్తించి కమ్యూనిటీ హాలు నిర్మాణానికి అనుమతి ఇచ్చారన్నారు.

శ్రీ షిరిడి సాయి బాబా వారి కార్యక్రమాలు జరిగేటప్పుడు అన్నదానం ఇతర కార్యక్రమాలకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాల్ నిర్మించడం జరుగు తుందన్నారు. కాంట్రాక్టర్ ఇసుక పల్లి తాతారావు ఆధ్వర్యంలో గత 6 సంవత్సరాల క్రితం ఇక్కడ శ్రీ షిరిడి సాయిబాబా వారి సాయి ప్రేమ మందిర్ పేరుతో ఆలయాన్ని నిర్మించి. అనేక భక్తి,సేవ కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. అయ్యప్ప మాల ధారణ వేసుకున్న వారికి, ప్రతి గురువారం పేదలకు అన్నదానం చేయడం వంటి గొప్ప సేవా కార్యక్రమాలు చేస్తున్న కమిటీ సభ్యులు మరింత మంచి సేవా కార్యక్రమాలు చేయాలని ఎస్ఎంఆర్ పెదబాబు ఆకాంక్షించారు.

# రామకృష్ణ గ్రీన్ టెక్ సొల్యూషన్స్ ప్రారంభించిన ఎస్ఎంఆర్ పెదబాబు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక మినీ బైపాస్ రోడ్డు పోస్టల్ కాలనీ 3వ రోడ్లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీరామకృష్ణ గ్రీన్ టెక్ సొల్యూషన్స్ షో రూమ్ నగరపాలక సంస్థ కో–ఆప్షన్స్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్ఎంఆర్ పెదబాబు మాట్లాడుతూ నూతనంగా నిర్మించే ఏ కట్టడమైనా తక్కువ ఖర్చుతో అందంగా ఉండాలని ఆశిస్తారు. అటువంటి ఆశలను నిజంగా నెరవేర్చడానికి ఏలూరు నగరంలో ఈ షోరూం ప్రారంభమైందని ఎస్ఎంఆర్ పెదబాబు అన్నారు. యూపీవీసీ విండోస్,యూపీవీసీ డోర్స్,డబ్ల్యూ పిసి మరియు పివిసి సీలింగ్స్, పోలిగ్రానైట్ షీట్స్,మొదలగునవి కావలసినవారు ప్రతి ఒక్కరూ ఈ షో రూమ్ సందర్శించి మీ కలల కట్టడాలను సహకారం చేసుకోవాలని ఎస్ఎంఆర్ పెదబాబు ఆకాంక్షించారు. షోరూం ప్రారంభించిన పెదబాబు తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి పూజా కార్యక్రమం నిర్వహించారు.అధినేతలు యాదగిరి కృష్ణ చైతన్య, నిహారికలు ఈ సందర్భంగా ఎస్ఎంఆర్ పెదబాబును ఘనంగా సత్కరించారు.

# ద్విచక్ర వాహనం నుండి పడి మహిళకు తీవ్ర గాయాలు



**దెందులూరు,మేజర్ న్యూస్ :** దెందులూరు జాతి రహదారి ద్విచక్ర వాహనం వెనుక కూర్చున్న మహిళ కింద పడి గాయాలు. అపస్మారక స్థితిలో ఉన్న మహిళను కాపాడాలంటూ 108కి కాల్ చేసిన స్థానికులు, కనీసం అరగంట పడుతుందని సమాధానం ఇస్తున్న అంబులెన్స్ సిబ్బంది.

# యోగానంద నేత్రాలయం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరం





**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాజమండ్రి దగ్గర వేమగిరిలో ఉన్న పరమహంస యోగానంద నేత్రాలయం వారు ఎల్వీ ప్రసాద్ నేత్ర విజ్ఞాన అనుబంధ సంస్థతో కలసి స్థానిక రామకోటి సమీపంలోని శివాలయం కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నగరపాలక సంస్థ కో–ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెద్దబాబు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగ పెదబాబు మాట్లాడుతూ లయన్ మానేపల్లి రామారావు ఆధ్వర్యంలో గత 18 సంవత్సరాలుగా 12 వేల మందికి ఉచిత నేత్ర వైద్యాన్ని అందించారన్నారు.

ఈరోజు జరుగుతున్న ఉచిత నేత్ర వైద్య శిబిరానికి 100 మంది పైగా హాజరయ్యారన్నారు. వీరందరికీ కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి భోజనం ట్రాన్స్పోర్ట్ ఖర్చులతో వేమగిరిలోని పరమహంస యోగానంద నేత్రాలయానికి తీసుకువెళ్లి.కంటి శాస్త్రచికిత్సల అనంతరం చికిత్సకు వచ్చిన వారిని ఎక్కడండి అయితే తీసుకువెళ్లారు అక్కడికే తీసుకొచ్చి విడిచిపెడతామన్నారు. ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా ఉచిత కంటి వైద్య పరీక్షలు, చత్రచికిత్సలు అవసరం అయ్యే వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఎస్ఎంఆర్ పెద్దబాబు కోరారు.నిరుపేదల కంటి చూపు కోసం ఇంత గొప్ప సేవ చేస్తున్న లయన్ మానేపల్లి రామారావును ఎస్ఎంఆర్ పెదబాబు ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రతిఒక్కరు జాతీయ భావంతో మెలగాలి





**రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ**
**-ముగిసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**భీమవరం,మేజర్‌న్యూస్:**స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తితో సమ సమాజ నిర్మాణం వైపు ప్రజలంతా అడుగులు ముందుకు వేయాలని, ప్రతి ఒక్కరు జాతీయ భావంతో మెలగాలని రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ అన్నారు. భీమవరం క్విట్ ఇండియా స్థూపం వద్ద శ్రీవిజ్ఞానవేదిక, క్విట్ ఇండియా స్థూప పునః నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ పక్షోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.
రాజ్యసభ సభ్యులు సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి మన దేశంపై మమకారంతో జాతీయతా భావాన్ని మనసులో నిప్పుకోవాలని, నేటి తరానికి స్వాతంత్ర స్ఫూర్తిని తెలియచెప్పాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఆనాటి స్వాతంత్యంలో ఉద్యమ కారులైన భారతీయులంతా యువకులనేనని, ఎన్ని యుగాలైన భారత స్వాతంత్ర్య సంగ్రామం చెరగని ముద్రలా చరిత్రలో మెలిగిపోతుందని అన్నారు. భీమవరంలో 1942 ఆగస్టు 17న జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో భూపతిరాజు సుబ్బ తాతరాజు, దంతులూరి నారాయణరాజు, అడవి బాపిరాజు, గొట్టుముక్కల రామచంద్రరాజు లాంటి వారి నాయకత్వంలో ఆనాడే స్వాతంత్ర్యం వచ్చిన్నట్లు ఉద్యమం సాగించి గ్రామగ్రామన ఉద్యమ స్ఫూర్తిని కలిగించారని అన్నారు. ఈ క్విట్ ఇండియా స్థూపం ఒక పర్యాటక కేంద్రంగా చేయడానికి మనందరం కృషి చేద్దామని రాజ్యసభ సభ్యులు సత్యనారాయణ అన్నారు.
పక్షోత్సవాల కమిటీ కన్వీనర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ క్విట్ ఇండియా స్థూపం ప్రధాన ద్వారం లకు దాతలను కోరామని, ఆనంద ఫౌండేషన్ చైర్మన్ ఉద్దరాజు కాశి విశ్వనాధరాజు ముందుకు వచ్చారని, బుద్ధిని కాంస్య విగ్రహాన్ని ఏఎస్ఆర్ రాజు చారిటబుల్ ట్రస్ట్, వసుధ ఫౌండేషన్, రాష్ట్ర మున్సిపల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ కృష్ణ మోహన్ అందిస్తున్నారని అన్నారు. అనంతరం పక్షోత్సవాల్లో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రశంసా పత్రాలను అందించారు. అమరవీరుల కుటుంబ సభ్యులు గొట్టుముక్కల పద్మావతి, రుద్రరాజు కృష్ణంరాజు, పాలకోడేటి కార్తీక్, మ్యాజిక్ స్టార్ బోస్, దేశభక్తులు వడ్డీ సుబ్బారావును ఎంపీ సత్యనారాయణ సత్కరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు అరసవల్లి సుబ్రమణ్యం, ఇందుకూరి ప్రసాద రాజు, బీజేపీ నాయకులు అల్లూరి సాయి దుర్గరాజు, కోమటి రవి, రమణరాజు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం నేత శ్రీరామమూర్తి త్యాగం వెలకట్టలేనిది



**యలమంచిలి,మేజర్‌న్యూస్:** సిపిఎం సీనియర్ నేత వలవల శ్రీరామమూర్తి త్యాగం వెలకట్టలేనిదని ఆ పార్టీ మండల కార్యదర్శి కానేటి బాలరాజు అన్నారు. మండలంలోని చించినాడ అమరవీరుల స్మారక భవనం నందు అమరజీవి వలవల శ్రీరామమూర్తి ప్రధమ వర్ధంతి సభ ను ఆదివారం నిర్వహించారు. ఈ సభకు సీనియర్ నాయకులు దేవ సుధాకర్ అధ్యక్షతన జరిగిన సభలో బాలరాజు మాట్లాడుతూ తాను నమ్మిన కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ఆచరించి ఉపాధ్యాయ వృత్తిని సైతం వదులు కున్నారన్నారు.ప్రజా ఉద్యమాలే ఊపిరి గా పేద బడుగు బలహీన వర్గాలు రైతులు సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారన్నారు.చివరికి తాను మరణించినా సమాజానికి ఉపయోగపడాలనే ఉద్దేశంతో తన నేత్రాలను దేహాన్ని సైతం మెడికల్ కళాశాలకు వితరణ చేయడం అభినందించదగ్గ విషయం అన్నారు. స్ఫూర్తిదాయకంగా నిలిచిన శ్రీరామమూర్తి జీవితం ఆదర్శనీయమని , అటువంటి త్యాగధనుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని పనిచేయడమే వారికి అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. తొలుత శ్రీరామ మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొల్ల ఏడుకొండల శ్రీనివాస్, ప్రశాంతి, జయశ్రీ,కోరం వెంకటేశ్వరరావు, నేలపాటి లూదర్ బాబు, కేత శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపురంలో మంత్రి నారా లోకేష్



**నర్సాపురం, మేజర్ న్యూస్:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆదివారం మంగళగిరి నుండి పాలకొల్లు వెళుతూ నర్సాపురంలో ఆగారు.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు తదితర నాయకులతో కలిసి కొద్దిసేపు ముచ్చటించారు. అనంతరం భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కుమార్తె నిశ్చితార్థానికి పాలకొల్లు వెళ్లారు.

# నీట మునిగిన పంట పొలాలు



**ఇరగవరం,మేజర్‌న్యూస్ :** ఇప్పటివరకు వివిధ ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టపోయిన రైతుకు ఇటీవల కురిసిన వర్షంతో మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టయ్యింది. అసలే వరినాట్లు ఆలస్యం, దీనికితోడు తీవ్ర వర్షం పడటంతో వరి నీటమునిగింది. సుమారు నెలరోజులు దాటకుండానే నీటిమునగడంతో మొలకలు కుళ్ళిపోతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. మూడురోజులు గడుస్తున్న ఇప్పటివరకు మురుగునీరు బయటికి వెళ్లకపోవడంతో మళ్ళీ వరి నాట్లు వేయలేమోమో అనే ఆలోచనలో రైతులున్నారు.సుమారు 3వేల ఎకరాలు నీటమునిగినట్లు అధికారిక సమాచారం. రేలంగి, కావలిపురం,అర్జునుడిపాలెం,గోటేరు గ్రామాల్లో పూర్తిగా మరికొన్ని గ్రామాల్లో మధ్యస్తంగా వరినా ట్లు జలమయమయ్యాయి.దీనిపై ఇరగవరం మండల వ్యవసాయధికారి వై. రాఘవేంద్రరావుని వివరణ కోరగా ప్రస్తుతం రైతులు అధిక శాతం ఎమ్. టీ. యూ 1318 రకం వరివంగాడాలు నాటరాని చెప్పారు. ఈ వరి రకం అన్ని వాతావరణాలను తట్టుకుంటుందని తెలిపారు. నీటమునిగిన 6రోజులవరకు ఎటువంటి నష్టం జరదని చెప్పారు.గత సంవత్సరం ఇదేవిధంగా జరిగిందని అయినా వరి ఆరోగ్యంగానే ఉందని కాబట్టి రైతులు ఆందోళన చెందవద్దని చెప్పారు. నీరు తగ్గుముఖం పట్టిన వెంటనే వాలీడ మైసిన్ మందును ఒక లీటరికి 2ఎమ్. ఎల్ చొప్పున పిచికారీ చేయడం వలన తిరిగి ఏపుగా పెరుగుతాయని తెలిపారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఏపీయూడబ్ల్యూజే నిరంతర కృషి





ముదినేపల్లి,మేజర్‌న్యూస్ : జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఏపీయూడబ్ల్యూజే నిరంతరం కృషి చేస్తుందని సీనియర్ జర్నలిస్ట్ గుడివాడ నాగమల్లేశ్వరరావు అన్నారు. ఏపీయూడబ్ల్యూజే 69వ ఆవిర్భావ దినోత్సవాన్ని ముదినేపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదినేపల్లి ప్రెస్ క్లబ్ ఐక్యతతో స్థానిక సమస్యలపై పోరాడిందని ఇందుకు యూనియన్ జిల్లా, రాష్ట్ర నాయకత్వం దన్నుగా నిలిచిందన్నారు. రానున్న దినాల్లో సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. తనకు ప్రెస్ క్లబ్ చేసిన సన్మానానికి కృతజ్ఞతలు తెలిపారు. తొలుత ఎంపీడీవో కార్యాలయ సమీపంలోని ఏపీయూడబ్ల్యూజే స్తూపంపై జెండాను ప్రెస్ క్లబ్ సభ్యులు ఎస్ సెల్వరాజు ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. సీనియర్ జర్నలిస్ట్ గుడివాడ నాగమల్లేశ్వరరావును ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చిలకలపల్లి నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సభ్యులు వి విజయ కుమార్ , సభ్యులు జి చంద్రశేఖర్ , పరిసే నందీశ్వరరావు (నంద), బొర్ర శివరాజ్, బిబివి నరసింహారావు (భుజంగం) ఘనంగా దుశ్శాలువాతో పూలమాలలతో సన్మానించారు.

## మావుళ్ళమ్మ జాతర మహోత్సవాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు



**భీమవరం, మేజర్ న్యూస్:**భీమవరం రెస్ట్ హౌస్ రోడ్డులోని రామాలయం వద్ద శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి 66వ జాతర మహోత్సవాలను ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ప్రారంభించారు. వాడవాడలా శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి జాతరలను సంప్రదాయ బద్దంగా నిర్వహించడం శుభ పరిణామమని అన్నారు.
అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నానని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. అనంతరం అమ్మవారి జాతరను కమిటీ సభ్యులు నిర్వహిం చారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. శ్రీకృష్ణ యాదవ సంఘం జాతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 20న జంగారెడ్డిగూడెంలో జాబ్ మేళ

**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ అధ్వర్యంలో చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం టౌన్ హాల్ నందు ఈ నెల 20వ తేదీ బుధవారం జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ,జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎన్.జితేంద్ర బాబు ఆదివారం తెలిపారు. ఈ జాబ్ ఫెయిర్ నందు 13 కంపెనీల ప్రతినిధులు పాల్గొంటరని, సుమారు 877 మంది నిరుద్యోగ యువతీ,యువకులకు ఉద్యోగ అవకాశలు కల్పించడం జరుగుతుంది.
ఈ జాబ్ మేళా కు పదవ తరగతి, ఇంటర్, ఐ.టి.ఐ, డిగ్రీ, పి.జి వంటి విద్యార్హతలు ఉండి 18-30 సం.వయసు గల వారు అర్హులని తెలిపారు.ఇతర వివరాల కు 96663 22032, 96525 03799,96425 98324ను (కమాండ్ కంట్రోల్ నంబర్స్ 99888 53335, 87126 55686, 87901 18349,87901 17279) ఈ జాబ్ మేళాకు హాజరు అయ్యే అభ్యర్థులు తమ బయడేటా,సర్టిఫికెట్స్ జీరాక్స్‌లతో ఉదయం 9 గంటలకు హాజరు కావాలని తెలియజేసారు.